
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 23 ఫిబ్రవరి 2023




లైసెన్సుల జారీపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ జారీ చేసే ట్రేడ్ లైసెన్స్‌ల ఆవశ్యకతపై వ్యాపార వర్గాలకు అవగాహన పెంచి, నగర వ్యాప్తంగా అన్ని షాపులకు లైసెన్సుల పరిధిలోకి తేవాలని కమిషనర్ హరిత శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, సచివాలయ శానిటరీ కార్యదర్శులతో నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖ పురోగతిపై సమీక్షను కమిషనర్ కార్యాలయంలో బుధవారం నిర్వహిం చారు. కమిషనర్ మాట్లా డుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో (క్లాప్) భాగంగా ప్రతి ఇంటినుంచి ప్రణాళికాబద్ధంగా చెత్తను సేకరించాలని, యూజర్ ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న కమిషనర్

శాసనమండలిలో మీ 'గొంతుక' అవుతాం..!

మీ సమస్యలే.. మా అజెండా..!

- పి.బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి నామినేషన్
- సంఘీభావం ప్రకటించిన విటపు, లక్ష్మణరావు
- తరలొచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు
- చిత్తూరులో వేలాది మందితో ర్యాలీ, సభ


నామినేషన్ దాఖలు చేస్తున్న ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి



నామినేషన్ దాఖలు చేస్తున్న పట్టభద్రులు అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

'నాలుగేళ్లుగా పిఆర్‌సి, డిఎలు ఇవ్వలేదు కనీసం జీతాలు ఒకటో తేదీ వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.. ఆఖరుకు ఒక్క డిఎస్‌సి ప్రకటించలేదు.. ఏం మొహం పెట్టుకుని ఎంఎల్‌సి ఓటడిగేందుకు అధికార పార్టీ వస్తుంది.. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలను శాసనమండలిలో వినిపిస్తాం.. మీ సమస్యలే మా అజెండా' అంటూ పిడిఎఫ్ అభ్యర్థులు పి.బాబురెడ్డి, మీగడ వెంకటే శ్వర్‌రెడ్డి, ఎంఎల్‌సిలు విటపు బాలసుబ్రమణ్యం, లక్ష్మణరావులు ఉద్ఘాటించారు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడనేది ఎంత వాస్తవమో, పిడిఎఫ్ అభ్యర్థుల విజయం అంతే వాస్తవమన్నారు. 'పదండి ముందుకు.. పదండి తోసుకు' అంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు వేలాదిగా జిల్లాకేంద్రమైన చిత్తూరుకు తరలొచ్చారు.. పోరాటాల పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలనే ఆశయం వారి మొహాల్లో కనిపించింది. వారి రాకతో కట్టమంచి ప్రాంతం జనసంద్రమైంది. తూర్పు రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి పోటీ చేసేందుకు పిడిఎఫ్ అభ్యర్థులు పి.బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డిలు బుధవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. తమ ఉద్యమ గొంతుకలను గెలిపించేం దుకు ఉదయం ఎనిమిది గంటలకే ఆ ప్రాంతం కిక్కిరిసి పోయింది. పిల్ల కాలువలన్నీ సముద్రంలో కలిసినట్లు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి యుటిఎఫ్, ఎస్‌టియు, టిటిడి ఇతర ఉపాధ్యా య, కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జనం కదిలొచ్చారు. పదిన్నర గంటల ప్రాంతంలో ర్యాలీ ప్రారంభమైంది. పిడిఎఫ్ ఎం ఎల్‌సిలు విటపు బాల సుబ్రమణ్యం, లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్. ప్రసాద్, సిఐటియు రాష్ట్ర నాయకులు కందారపు మురళి, ఎంఎల్‌సి అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి.బాబురెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మూలం రమేష్, ఎం.మోహన్‌రావు, మిరియం వెంకటేశ్వర్లు, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు శ్రీదేవి, ఎఐటియుసి నాయకులు రామానాయుడు, మురళిలు ప్రదర్శన ముందు భాగాన నడవగా మిగిలిన కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి వెంట నడిచారు. కట్టమంచి చెరువు నుంచి గాంధీవిగ్రహం వరకు దాదాపు రెండు కిలోమీటర్ల పొడవు ర్యాలీ ముందుకు సాగుతూ వెళ్లింది. ఈ సందర్భంగా లాంగ్ లీవ్ పిడిఎఫ్.. గెలవాలి.. గెలవాలి పిడిఎఫ్ అభ్యర్థులు గెలవాలి.. విజయం ఉద్యమ అభ్యర్థులదే అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ హైరోడ్డు మీదుగా గాంధీవిగ్రహం, ఎంఎస్ఆర్ కూడలి మీదుగా నాగయ్య కళాక్షేత్రం వరకు సాగింది. అనంతరం అక్కడ బహిరంగ సభ జరిగింది. సభ మధ్యలో ఎంఎల్‌సి అభ్యర్థులు ఇరువురూ వెళ్లి కలెక్టరేట్‌లో నామినేషన్లను దాఖలు చేశారు.

పిడిఎఫ్‌దే విజయం ..

గతంలో లాగే ఈ సారీ పిడిఎఫ్ అభ్యర్థులే ఈ తూర్పు రాయలసీమ ప్రాంతంలో విజయం సాధించనున్నారని, ఇందులో ఎలాంటి సందేహమూ లేదని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విటపు బాలసుబ్రమణ్యం అన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగయ్య కళాక్షేత్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మిక, విద్యార్థి, యువజన వేదిక ఆధ్వర్యంలో 'జాతీయ విద్యా విధానం.. రాష్ట్ర విద్యారంగంపై పరిణామాలు' అనే అంశంపై సదస్సు జరిగింది. జెవివి రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ అధ్యక్షత వహించారు. నాగయ్య కళాక్షేత్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు భారీ ఎత్తున కార్లతో ర్యాలీ నిర్వహిస్తే.. తాము జనం కాళ్లతో మట్టిపై ర్యాలీ నిర్వహించామని తెలిపారు. తమ నిరాడంబరతకు ఇదే నిదర్శనమని చెప్పారు. గతం కన్నా తమకు బలం పెరిగిందని, ఈ సారి భారీ ఎత్తున ప్రయివేటు ఉపాధ్యాయులు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఎంఎల్‌సి లక్ష్మణరావు మాట్లాడుతూ వైసిపి ఏ ముఖం పెట్టుకుని ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. నాలుగేళ్లుగా పిఆర్‌సి ఇవ్వలేదు, డిఎలు ఇవ్వలేదు కనీసం జీతాలు ఒకటో తేదీ వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ఆఖరుకు ఒక్క డిఎస్‌సి ఇవ్వలేకపోయారని వాపోయారు. అధికార పార్టీ ఏకంగా శాసనమండలిని రద్దు చేస్తామని చెప్పి, ఇపుడు అభ్యర్థులను పోటీకి పెట్టడం వారి ద్వందరీతికి నిదర్శనమన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కందారపు మురళి మాట్లాడుతూ సూర్యుడు తూర్పున ఉదయిస్తాడనేది ఎంత వాస్తవమో, పిడిఎఫ్ అభ్యర్థుల విజయం అంతే వాస్తవమని తెలిపారు. పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాలోని ఓటర్లను కలిసే [illegible] ఒక్క పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతు ఇస్తున్న ప్రజా సంఘాలకు మాత్రమే ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వందవాసి నాగరాజు, చిత్తూరు జిల్లా సిఐటియు నాయకులు వాడ గంగరాజు, అన్నమయ్య జిల్లా సిఐటియు నాయకులు శ్రీనివాసులు, చిత్తూరు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, ఐద్వా నాయకురాలు సాయి లక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రమణ, ఎఐటియుసి నాయకులు మురళి, రాష్ట్ర సంఘం నాయకులు రామానాయుడు వివిధ ప్రజా సంఘాల నాయ కులు, కార్యకర్తలు, ఉమ్మడి చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యద´ర్శులు జిల్లా కమిటీసభ్యులు, ఎస్‌టియు నాయ కులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



చిత్తూరు నగరంలో భారీ ప్రదర్శన దృశ్యం


భారీ ప్రదర్శన


నామినేషన్ దాఖలు చేస్తున్న మేరిగ మురళి

'మేరిగ' నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి -నెల్లూరు

వైసిపి స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థిగా మేరిగ మురళీధర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. వైసిపినేతలు, కార్యకర్తలు వెంట రాగ కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి- చిత్తూరు :తూర్పు రాయలసీమ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థులు బుధవారం చిత్తూరులో నామినేషన్ దాఖలు చేశారు. టీచర్ అభ్యర్థి పి. చంద్రశేఖర్‌రెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి చిత్తూరు కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, మంత్రి ఆర్‌కె రోజ, ఎంఎల్ఎ ఆర్. శ్రీనివాసులు, తదితరులు హాజర య్యారు. టిడిపి గ్రాడ్యుయేట్ అభ్యర్థి శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎంఎల్‌సి దొరబాబు, మాజీ మేయర్ కఠారి హేమలత, టిడిపి జిల్లా అధ్యక్షులు నాని, తదితరులు ఉన్నారు.


నామినేషన్‌దాఖలు చేస్తున్న వైసిపి అభ్యర్థులు

ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -పొదలకూరు :నెల్లూరు డివిజన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నోడల్ అధికారి డాక్టర్ పి ఎల్ దయాకర్ బుధవారం మండలంలోని తాటిపర్తి ప్రభుత్వ వైద్యశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ పనిచేసే సిబ్బంది చంద్రమౌళి నిత్యం అందుబాటులో వుండరని పలువురు పేషెంట్లు ఫిర్యాదు చేయగా అతనిని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్‌ఓ) కు సరెండర్ చేయాలని మహ్మదాపురం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో పలు రిజిస్టర్లు, మందులు, పరికరాలు సరైన పద్ధతిలో లేవని సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం : అన్నేబోయినపల్లి మన్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలి స్తున్న ట్రాక్టర్‌ను తహశీల్దార్ సుధాకర్ సీజ్ చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకోని పోలీస్టేషన్‌కు తరలించారు. లింగసముద్రం ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - లింగసముద్రం :లింగసముద్రం పంచాయతీ మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు మునగల మాలకొండారెడ్డి మనవడు రవిశంకర్‌రెడ్డి వివాహం పంచాయితీలోని రామకృష్ణపురం గ్రామంలో బుధవారం వైభవంగా జరిగింది. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరై నూతన వధువరులైన రవిశంకర్‌రెడ్డి,విజయ భార్గవిలను ఆశీర్వదించారు. మండల వైసిపి కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,వైసిపి మండల అధికార ప్రతినిధి వరికూటి కృష్ణారెడ్డి తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంఎల్ఎ

రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో ప్రకాశం జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి బొమ్మల కొటేశ్వరి బుధవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయంలో రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయం గ్రామం మధ్యలో అందరికీ అందుబాటులో, పరిసరాలు చాలా బాగున్నాయి అన్నారని గ్రంద పాలకులు దాసరి కోటేశ్వరరావు తెలిపారు.

పుణ్యక్షేత్రాలకు ఆర్‌టిసి బస్సులు


ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ఆర్‌టిసి డిపో నుంచి అరుణాచలం, రామేశ్వరం మొదలవు పుణ్యక్షేత్రాలకు దర్శనార్థం మార్చి 6న కందుకూరు డిపో నుంచి పుణ్యక్షేత్రాల దర్శనార్థం ప్రత్యేక బస్సులు నడుపుతునట్లు డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి తెలిపారు. ఈ యాత్రలో చిదంబరం, కుంభకోణం, తంజావూరు, స్వామి మలై ధనుష్కోటి, మధురై, జంబుకేశ్వరం, శ్రీరంగం, కాణిపాకం మొదలగు పుణ్యక్షేత్రాలు దర్శనార్థం కందుకూరు డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భోజన వసతితో కలుపుకొని ఒక టికెట్టు ధర రూ.5000 ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

ప్రజాశక్తి -కందుకూరు : ఆవధాన విద్యా సరస్వతి బులుసు అపర్ణచే నిర్వహించబడిన అష్టావధానం ఆహుతులను అలరించింది. వివి శేషయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పచ్చకులు అడిగిన ప్రశ్నలకు అవధానిని చక్కగా వివరించారు. గాయత్రి విద్యా సంస్థల సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో ధూపాటి రామాచార్యులు, ఈశ్వరీ గోపాలరావు, గుడ్లూరు వెంకటేశ్వరరావు, గుండా బత్తిన వెంకటస్వామి, సూరపోగు ఏసుదాసు, అలంకారం విజయకుమార్, పొన్నూరు శ్రీనివాసులు, మన్నేపల్లి ప్రమీలారాణి పచ్చకులుగా వ్యవహరించారు. భరద్వాజ, సంస్థ కార్యదర్శి గణపతి రాజు వెంకట మాల్యాద్రి పాల్గొన్నారు.

రైతు మృతిపై విచారణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెం గ్రామానికి చెందిన బూదాల సుబ్బారావు అనే రైతు ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ సమయంలో మండల స్థాయి అధికారులు రైతు మృతికి గల కారణాలను విశ్లేషిస్తూ ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. ఆ మేరకు డివిజన్ స్థాయి కమిటి విచారణలో భాగంగా కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక బుధవారం పోలినేనిపాలెం వచ్చారు. పంట నమోదుకు సంబంధించి ఇచ్చిన సర్వేనెం బర్లలో పంట వేశారా లేదా అనే విష యాలను పరిశీలించారు. స్థానికుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. నివేదికలను ఉన్నతాది కారులకు పంపనున్నారు. ఆమె వెంట డివిజన్ కమిటి సభ్యులైన వ్యవసాయ శాఖ ఎడి శేషగిరిరావు, డిఎస్పీ కండే శ్రీనివాసరావుతో పాటు మండల తహశీల్దార్ సుందరమ్మ, ఎఇ హేమంత్ భరత్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


విచారణ చేస్తున్న సబ్‌కలెక్టర్

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి..!


ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు

పట్టణంలోని బందావనంలో బుధవారం ఎంఎల్‌సి ఎలక్షన్ ప్రచారం జరిగింది. సిఐటియు నాయకులు ఓటర్లను కలిసి నిత్యం మధ్య తరగతి ప్రజలు, కార్మికులు, నిరుద్యోగులు, దళితుల సమస్యల పై మాట్లాడేందుకు పిడీఎఫ్ తరుపున పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని,ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డిని గెలిపించాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబికుమార్, సిఐటియు నాయ కులు ఎస్‌డి గౌస్ భాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఉలవపాడు : మార్చి 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్టు మీటింగ్‌లో అంగన్వాడీలను ఉద్దేశించి సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడారు. ఉలవపాడు ప్రాజెక్టు కమిటీ యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ ఇందిరావతి అధ్యక్షత వహించారు. సిఐటియు వివిధ మండలాల నాయకులు వాకా లతా రెడ్డి, బి.మార్తమ్మ, ఎస్‌కె పద్మజ, కత్తి. బుజ్జమ్మ, డి రమాదేవి పాల్గొన్నారు.

ఉలవపాడు మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం జరిగింది. సిఐటియు జిల్లానాయకులు జీవీబీకుమార్ పాల్గొని మాట్లాడారు. మార్చి 13న జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ మొదటి ప్రాధాన్యత ఓటును తూర్పు రాయలసీమ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి ఓటు వేయాలని కోరారు.


ఉలవపాడు మండలంలో..

ఇద్దరు నిందితులు అరెస్టు

బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు :దోపిడీలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న మనుబోలు అభిషేక్ లింగుబేరి రాంబాబు అను ఇద్దరు నిందితులను బాలాజీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరు నిందితుల నుంచి 8 సవర్ల బంగారు ఆభరణాలను, ఒక యాక్టీవా స్కూటిని సీజ్ చేశారు. నగర డిఎస్‌పి కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి డి. శ్రీనివాసులరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఇందుకూరు పేట మండలం, దేవీస్‌పేట పంచాయతీ, పాగావారి పాళెంకు చెందిన మనుబోలు అభిషేక్, నారాయణరెడ్డి పేట, లక్ష్మి గణపతివారి వీధి ప్రాంతానికి చెందిన లింగుభేరి రాంబాబులు ఇద్దరు తమ విలాసాలకు సులువుగా డబ్బు సంపాదించుకొనేందుకు ఒంటరిగా ఇళ్లలో ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకొని పగలు రెక్కి నిర్వహించడం ఇళ్లలోకి ప్రవేశించి చంపుతామంటూ కత్తులతో బెదిరించి ఆభరణాలు దొంగతనం చేసి పోలీసుల కళ్లు కప్పితిరుగుతున్నారన్నారు. ఈ నెల 16వ తేదిన నగరంలోని ఏసి నగర్, పాతపోస్టాఫీసు వీధిలో తన ఇంటిలో ఒంటరిగా ఉన్న గట్టుపల్లి హేమలత ఇంటిలోకి ప్రవేశించి చంపుతామని బెదిరించి బంగారు ఆభరణాలు తీసుకొని పారిపోయినట్లు బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. స్పందించిన నగర డిఎస్‌పి తన పర్యవేక్షణలో బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐ కె.రాములు నాయక్, ఎస్‌ఐ కె.సుమన్‌ల ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారన్నారు. నగరంలోని ఎస్‌విజిఎస్ కళాశాల సమీపంలో అనుమానాస్పదంలో తిరుగుత ఃన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా అసలు విషయం బహి ర్గతం అయిందన్నారు. నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను కోర్టుకు అప్పగిస్తున్నట్లు తెలిపారు.



పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల త్వరలో ఎన్ఎసి అక్రెడిటేషన్‌కు వెళ్తున్న సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులు రూ.1,75,000 విలువ చేసే సామాగ్రి అందజేశారు. 6 స్టీల్ బీరువాలు, 2ఎసిలు కళాశాలకు బహూకరించారు. వీరిలో కొంత మంది రిటైర్డ్ హెడ్ మాస్టర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇప్పగుంట మల్లికార్జున రావు శిష్య బందం అందజేశారు. పలు బ్యాచ్‌లకు మొత్తం పది మంది సిహెచ్ మురళీ కష్ణ (1970-75 బ్యాచ్) రూ. 50000 విలువ గల 2-టన్ ఎసిని, కే. రామచంద్ర ప్రసాద్ (1973-75 బ్యాచ్), శంకర ప్రసాద్ (1977-79 బ్యాచ్), డా. గంగాధర్ (1975-77 బ్యాచ్) ముగ్గురు కలసి రూ.42000 విలువ గల 1.5-టన్ ఎసిని కళాశాలకు బహూకరించారు. రూ.83000 విలువ చేసే 6 స్టీల్-గ్లాసు బీరువాలను కె.శ్రీరామచంద్ర రావు (1969 -74బ్యాచ్), డి సుబ్రమణ్యం (1969-74బ్యాచ్), ఎస్ శారదా దేవి (1971-74బ్యాచ్), యం. శ్రీనివాస మూర్తి (1970-75బ్యాచ్), జే.వీ. నాగేశ్వర రావు (1979-72బ్యాచ్), యస్. మంజుల (1973-78 బ్యాచ్), వీ. శ్రీవేంకటేశ్వర్లు (1969-71 బ్యాచ్), ఆర్. హనుమంత రావు (1975-77 బ్యాచ్), యస్. రత్నం (1975-77 బ్యాచ్), యస్. అరుణ కుమారి (1971-74 బ్యాచ్) బహూ కరించారు. విలువైన వస్తు సామగ్రిని అందజేసినందులకు ప్రత్యేకంగా కొండేపి శ్రీరామ చంద్రరావుకి, ఇతర పూర్వ విద్యార్థులకు, కళాశాల అభివద్ధికి చొరవ తీసుకొన్న మల్లికార్జునరావుకు క్రళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, కళాశాల సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. న్యాక్ సాధన సమితి సభ్యులు మంచిరాజు మురళీ మోహన్ పాల్గొన్నారు.



వైసిపి పాలనలో అరాచకాలు..!

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు 'సోమిరెడ్డి'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వైసిపి పాలన అరాచకాలకు అడ్డాగా మారిందని, పోలీసులు బానిసలుగా మారారని, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ముత్తుకూరు మండల టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నపూర్ణగా పేరున్న ఎపి అల్లకల్లోలంగా మారిందన్నారు. టిడిపి నేతలు, ప్రజలు బానిసల్లా బతకాల్సిన అవసరం లేదని, ..యుద్ధంలో సైనికుల్లా పోరాడుదామని ..రాష్ట్ర భవిష్యత్తు కోసం తాడోపేడో తేల్చుకోవాలన్నారు. అక్రమార్జన తప్ప అన్నదాతల గోడు పట్టని వ్యక్తి వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి .వ్యవసాయ శాఖ మంత్రిగా రైతుల కోసం కనీసం ఒక్క సమీక్ష నిర్వహించిన పాపాన పోలేదన్నారు. ముత్తుకూరు పంటపాళెంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ పరిశీలకులు, కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు. సోమిరెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేశారని, ..చరిత్రలో ఎన్నడూ జరగని దుర్మార్గాలను చూస్తున్నామన్నారు. పట్టపగలే పోలీసుల సమక్షంలోనే దాడులు చేయడం...తిరిగి బాధితులపైనే కేసులు పెట్టడం ఇక్కడే చూస్తున్నామన్నారు. ప్రశాంతంగా ఉండే ఎపి ఇప్పుడు బీహార్, ఉత్తర ప్రదేశ్‌ల్లో కన్నా దారుణంగా మారిందన్నారు. తాను ఎన్నికల్లో ఓడిపోయినా ఏనాడు రైతుల సమస్యలను విస్మరించలేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ప్రభుత్వం ప్రకటలు ఇస్తుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఏం చేస్తుందన్నారు.



మాట్లాడుతున్న సోమిరెడ్డి

ఎన్నికల అబ్జర్వర్ల నియామకం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ముగ్గురు అబ్జర్వర్లను నియామకం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం, నెల్లూరు. చిత్తూరు గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా కె.సునీత ఐఎఎస్ ,ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా కోన శశిధర్ ఐఎఎస్‌ను, స్థానిక సంస్థల ఎం ఎల్ సి ఎన్నికల పరిశీలకులుగా బి. శ్రీధర్ ఐఎఎస్‌ను నియమించింది.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అన్నపూర్ణ వంటి ఆంధ్రరాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచకాలకు అడ్డాగా మార్చివేశారని టిడిపి పొలిటిబ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమె త్తారు. బుధవారం సాయంత్రం తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు మద్దిన గోపాలయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో ప్రత్యేక పరిశీలకులు దివి శివరాంతో కలసి అయన పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, కన్వీనర్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, వరిగొండ చినబాబి రెడ్డి, కొణతం రఘుబాబు, ముత్యాలు శ్రీనివాసులు, రాధాకష్ణ నాయుడు, పాకం వెంకయ్య వీరబోయిన గంగాధర్ పాల్గొన్నారు.

సచివాలయంలో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 22/1 బి.వి నగర్, మదర్ తెరిసా వీధి వార్డు సచివాలయాన్ని కమిషనర్ బుధవారం తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు.

క్విజ్ పోటీల్లో విజేతలు వీరే..

ప్రజాశక్తి -నెల్లూరు :స్థానిక డికెడబ్ల్యూ కళాశాల సమావేశ మందిరంలో జిల్లాలోని పలు డిగ్రీ కాలేజీ విద్యార్థులకు అధికారిక గణాంకాల వ్యవస్థ, ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో ఉద్యోగఉపాధి అవకాశాలు" అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం క్విజ్ పోటీలు చేపట్టారు. ఎన్ఎస్ఎస్ఓ ఉప ప్రాంతీయ కార్యాలయ అధికారులు జి.శ్రీనివాసరావు, టి.రామకృష్ణల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన 8 డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.క్విజ్‌లో ప్రథమ విజేతలుగా డికెడబ్ల్యూ కళాశాల విద్యార్థులు గాయత్రీ, మానస, వకుళ, సుమతి, వర్షితలు నిలిచారు. ద్వితీయ బహుమతులను ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థినులు పూజిత, రేష్మ, షాహిన్, లక్ష్మి ప్రసన్న, హరిప్రియలు కైవసం చేసుకున్నారు. తృతీయ బహుమతులను జెనెక్స్ కళాశాల విద్యార్థునులు లంకా హరిత, దుర్గాశ్రావణి, పావని, రిషిత తదితరులు అందుకున్నారు. విజేతలకు డికె డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గిరి బహుమతులు అందజేశారు. మిగిలిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. డికెడ బ్ల్యూ కళాశాల స్టాటిస్టిక్స్ డిపార్టెంట్ అధిపతి శ్రీనివాసులు వంద సమర్పణ చేశారు.

యువకుడి దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గ పరిధిలోని తల్పగిరి కాలనీ ప్రాంతంలో యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేశారు. బుధవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడి భార్య పావని, తల్లి విజయలక్ష్మి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనుదీప్(30) పొదలకూరులోని రామమందిరం వీధికి చెందిన వారు. 2019లో వివాహం జరిగింది. మూడేళ్ల కుమార్తె ఉంది. మృతుడి తల్లి విజయలక్ష్మి సైదాపురంలోని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. అనుదీప్ వెంకటాచలం సిఆర్‌సి కళాశాలలో మానసిక వికలాంగులకు సంబంధించిన ప్రత్యేక కోర్సును అభ్యసించడంతోపాటు స్పీచ్ తెరఫీ క్లాసులకు వెళ్తుండేవాడు. బుజ బుజనెల్లూరు ప్రాంతంలోని గణపతి ప్లాజాలో ఓ ప్లాట్‌ను అద్దెకు తీసుకొని జీవిస్తున్నారు. పొదలకూరులో ఉన్నప్పుడు ఆ ప్రాంతంలో మృతుడి ఇంటికీ సమీపంలో సురేష్ అనే వ్యక్తితో స్నేహం ఏర్పడింది. అనంతరం ఫ్యామిలీ స్నేహితులుగా ఉన్నారు. అనుదీప్ చదువు నిమిత్తం నగరానికి వచ్చిన తర్వాత వారి మధ్య మాటలు తగ్గాయి. బుధవారం తెల్లవారు జామున సురేష్ మృతుని భార్య పావని సెల్ ఫోన్‌కు కాల్ చేయగా నిద్రపో తుండటం వల్ల మాట్లాడలేకపోయింది. తాను ఫోన్ తీయ్యకపోవడంతో వెంటనే మృతుడి సెల్‌ఫోన్‌కు సురేష్ ఫోన్ చేయడంతో కొద్ది సమయం మాట్లాడిన అనంతరం తన మిత్రుడిని రైల్వే స్టేషన్‌లో వదిలి వస్తానంటూ బయటకు వెళ్లిన అనుదీప్ తెల్లవారినా ఇంటికి రాకపోవడంతో ఉదయం 6 గంటలకు మృతుడి సెల్‌ఫోన్‌కు ఫోన్ చేయగా రింగ్ అయింది. తిరిగి మళ్లీ ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని సమాధానం వచ్చింది. విషయం తెలుసుకున్న మృతుడి తల్లి విజయలక్ష్మి సైతం ఫోన్ చేసింది. అదే సమా ధానం వచ్చింది. తన భర్తకు జిమ్‌కు వెళ్లే అలవాటు ఉన్నందున అక్కడి వెళ్లి ఉంటాడేమో అని భావించి మరి కొంత సమయం వేచి చూసి తిరిగి ఫోన్ చేయగా పోలీసులు లిఫ్ట్ చేసి సమాచారం అందజేశారు. ఎవరో హత్య చేశారని సమాధానం చెప్పారు. తన భర్త మరణానికి సురేష్ అనే యువకుడిపై అనుమానం ఉందని, పోలీసులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదులో పేర్కొంది.



అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని రామదేవులపాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఎపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట మోహన్, వైస్ ప్రెసిడెంట్ డి.మహేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 సంవత్సరాల నుండి అంగన్‌వాడీ టీచర్ లేఖ ఆయమ్మ అవస్థలు పడుతూ విధులు నిర్వహిస్తుందని గ్రామస్తులు వారికి తెలియపరచారన్నారు. ఉన్నత అదికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్ట్‌ను భర్తీ చెయ్యాలని వారు కోరారు. అలాగే పక్కనే ఉన్నా ఎలిమెంటరీ స్కూల్‌ను మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించగా జగనన్న చెక్కిలు కాలపరిమితి అయిపోయిన అందిస్తున్నారు వారు గమనించారు. ఈ అంశంపై అధికారులు గమించాలని కోరారు.

ప్రీస్కూల్లో హాజరు శాతం పెంచాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రీ స్కూల్ హాజరు నూరుశాతం పెంచాలని గండిపాలెం సెక్టర్ సూపర్వైజర్ షేక్.షాను తెలిపారు. బుధవారం ఉదయగిరి మండలం దుంపవారి పల్లి, గుడినరవ, సున్నంవారి చింతల, తిరుమలపురం, ఎస్‌టి కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె బుధవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆయాలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణలో తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, పోషకాహారం సక్రమంగా పంపిణీ చేయాలని, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధన, చెంచు రత్నమ్మ, సాలమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన దగ్గుపాటి పెంచల ప్రసాద్ తన కుమారుడు పెంచలసాయి దీక్షిత్ అనారోగ్యంతో చెన్నైలోని రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేని కారణంగా శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం అందచేయాలని విన్నవించారు. వెంటనే స్పందించిన ఎంఎల్‌ఎ సిఎంసహాయనిధి మంజూరు చేయాలని సిఫార్సు చేసి రూ.1.50 లక్షలు మంజూర య్యేలా కృషి చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముందస్తుగా నిధులు మంజూరైన పత్రాన్ని నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో కుటుంబసభ్యులకు అందజేశారు.

వికలాంగుడికి చేయూత



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ బాలకృష్ణారెడ్డి నగర్ 16వ వార్డులో నివాసముంటున్న మొగిలి.నరసింహ అనే వ్యక్తుకితో వికలాంగుడు మంచానికే పరిమితమైన విషయం తెలుసుకొన్న హ్యాపీ సేవాసంస్థ సభ్యులు తక్షణం గుప్తదాత సహకారంతో బుధవారం అతనికి వీల్‌చైర్ అందించారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, గౌరవ సలహా దారులు మొగిల్ సిరాజ్ అహ్మద్ బేగ్, సంస్థ ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, చేవూరి ప్రభయ్య, శివనారాయణ, జాగో సేవాసంస్థ అధ్యక్షులు షేక్.జమీర్, షేక్. సుభాని, మొగిలి. వనమ్మ తదితరులున్నారు.

తుఫాన్‌నగర్‌లో నీటి సరఫరా



ప్రజాశక్తి-కావలి : స్థానిక తుఫాన్ నగర్‌లో నాలుగు రోజులుగా మున్సిపల్ వాటర్ రాక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కావలి ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకి తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఆయన వెంటనే వాటర్ ట్యాంకర్లను పంపించి ప్రజలకు నీళ్లు అందజేశారు. ఈ సందర్భంగా తుఫాన్ నగర్, పాత మసీదు ఏరియాలోని ప్రజలు మాట్లాడుతూ మున్సిపల్ వాటర్ రాక పోతే ఇక్కడప్రజలుచాలాఇబ్బందులు పడతారని, అందరూ మున్సిపల్ వాటర్ మీదే ఆధారపడి ఉన్నామని తెలిపారు. నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపిన వెంటనే తమకు నీళ్లు అందజేసిన కమిషనర్ శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

రేపు వాహనాల వేలం

ప్రజాశక్తి-ఉదయగిరి : వివిధ కేసులలో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలను నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సెబ్ సమక్షంలో 24వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఉదయగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి సెబ్ ఎస్ఐ మురళీకృష్ణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ వేలంలో హీరో స్ప్లెండర్ ప్లస్ బైక్‌కు ధరావత్తు రూ.300, టివిఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ధరావత్తు రూ.200, అపాచీ ఆర్టిఆర్ 150 సిసి బైక్ రూ.2,300, మోటర్ జిపి రూ.8,00 చలానా చెల్లించి ఆసక్తి కలిగిన వారు పాటలో పాల్గొనవచ్చన్నారు. ఇతర వివరాల కోసం ఉదయగిరి సెబ్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-బిట్రగుంట : కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న బీలకుట క్షేత్ర శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను కరపత్రాలను ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆయన సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని తెలిపారు. 2022 సంవత్సరం కోవిడ్ నిబంధనలతో బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్లు, ఈ ఏడాది కూడా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆరవ రాధాకృష్ణ, జెపి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్‌గౌడ్, చంద్రమౌళి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ట్రాక్టర్ : డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి-కొడవలూరు : ఆగి ఉన్న లారీని ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం చెందారు. ఈ సంఘటన నార్త్ రాజుపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. కోవూరు మండలం, ఇనమడుగు హరిజనవాడకు చెందిన దుగ్గులూరు పవన్ (20) ట్రాక్టర్ కట్టెల లోడుతో కొడవలూరు మండలం రేగడిచెలికలోని డబ్స్ ఫ్యాక్టరీకి మంగళవారం రాత్రి బయల్దేరారు. నార్త్ రాజుపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. ట్రాక్టర్ నడుపుతున్న పవన్ తీవ్రంగా గాయపడి అక్కడకక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్లో మరో ఇద్దరు వ్యక్తులున్నప్పటికీ వారిద్దరూ సురక్షితంగా బయటపడ్డారు. ఎస్ఐ సుబ్బారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దొంగలు హల్‌చల్

ప్రజాశక్తి-దగదర్తి : మండలం పరిధిలోని పెద్దపుత్తేడు పంచాయతీలో చెందిన అమజల వేణు ఇంట్లో దొంగతనం చోటుచేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి వివరాల మేరకు.. పెద్దపుత్తేడు గ్రామంలో నివాసముంటున్న ఆమజల వేణు కుటుంబ సభ్యులతో కలిసి విహారాత్రకు వెళ్లి మంగళవారం ఉదయాన్నే ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నారన్నారు. ఇంట్లో వెళ్లి సరికి బీరువాలో దాచిపెట్టిన 20 గ్రాముల బంగారం సుమారు రూ.2 లక్షలు ఉంటుందని అంతేగాక పదివేల రూపాయలు డబ్బు ఎత్తుకుని వెళ్లారని వారు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని సున్నబట్టి జాతీయ రహదారికి సుమారు 200 మీటర్ల దూరంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పశువుల కాపర్లు పశువులను మేతకు తోలుకోపోతుండగా మృతి చెందిన వ్యక్తిని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని చేరుకున్న ఎస్ఐ ముద్దేహాన్ని పరిశీలించారు. మృతిని వయసు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు మధ్యలో ఉండవచ్చని తెలిపారు. అతని ఒంటిపై పచ్చని టీ షర్టు షాట్ ధరించి ఉన్నారని తెలిపారు. మూర్తురుడి పక్కనే పురుగుల మందు డబ్బా దమ్స్ బాట్లు ఉన్నాయన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. పోస్ట్‌మార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల తరలించామన్నారు.

మట్టి మాఫియా ఆగడాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది. మాఫియా దెబ్బకు అధికారులు సైతం హడలిపోతున్నారు. మండలంలోని విరువూరు పంచాయతీలో సర్వే నెంబర్ 569 లో 17.40 సెంట్లు విస్తీర్ణంలో నెల రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా జేసీబీ సాయంతో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. మట్టి తరలించేందుకు నెంబర్లు లేని ట్రాక్టర్లతో మట్టిని రాత్రులు తరలిస్తున్నారు. నిలువరించేందుకు అధికారులు వెళ్లాలంటే హడలిపోతున్నారు. నేతల అండదండలతో మాఫియా రెచ్చిపోతున్నారు. ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు, పోలీసులు, గ్రామస్తులు సాయంతో మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో తవ్వకాలను అడ్డుకొని ఒక జేసీబీ, ఐదు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విఆర్ఒ ఆదినారాయణ తెలిపారు. ఎస్ఐ బాలమహేంద్రనాయక్ కేసు నమదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

ఉగాది నాటికి 16వేల గృహప్రవేశాలు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రానున్న ఉగాదికి జిల్లాలో 16 వేల ఇళ్లకు పైగా గృహ ప్రవేశాలు చేసేలా ప్రణాళిక మేరకు సిద్ధం చేసినట్లు కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. ఆత్మ కూరు మున్సిపల్ పరిధిలోని పమిడపాడు, నెల్లూరుపాలెం వద్ద బుధవారం జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ చక్రధర్ బాబు పరిశీలిం చారు. తొలుత జిల్లా కలెక్టర్ పమిడపాడు వద్ద జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ లే అవుట్‌లో మొత్తం 629 ఇళ్ల మంజూరు చేసినట్లు, అందులో బిలో బేస్‌మెంట్ స్థాయిలో 243, బేస్మెంట్ స్థాయిలో 312, రూఫ్ లెవెల్‌లో 41, రూఫ్ కాస్ట్‌లో 8, పూర్తయినవి 25 గృహాలు ఉన్నాయని కలెక్టర్‌కు గృహనిర్మాణ శాఖ అధికారులు వివరించారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి వివిధ దశల్లో వున్న ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు స్టేజీ అప్డేషన్ చేయాలన్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయడానికి అధికారులంద రూ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను సాకారం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణాలు చేపట్టిందన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకం కింద జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 69వేల ఇళ్ళ మంజూరయ్యాయని తెలిపారు. ఈ ఉగాదినాటికి జిల్లాలో మొత్తం 16 వేల ఇళ్లు నిర్మించి మెగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల, డివిజన్, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి, గృహ నిర్మాణాలను వేగవంతంగా నిర్మించేలా ప్రతి శనివారం డ్రైవ్ మోడ్‌లో చర్యలు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 6 వేల ఇల్లు పూర్తి అయి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని, మరో 4 వేల ఇల్లు రూఫ్ స్థాయిలో ఉన్నాయన్నారు. మరో 2 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రోజు ఆత్మకూరు మునిసిపల్ పరిధిలోని జగనన్న కాలనీలో ఒకే రోజు 35 శ్లాబులు వేసేలా ఆర్‌డిఒ, మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. రోజుకి కనీసం 900 ఇల్లు నిర్మించేలా లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతివారం రూ.8 కోట్లు బిల్స్ నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి రూ.35 వేలు డ్వాక్రా రుణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు స్వయం సహాయక సంఘం లో ఉన్న 60 శాతం మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు రుణం ఇస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు జగనన్న కాలనీల్లో విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి వెంకట దాసు, ఆత్మకూరు ఆర్.డి.ఒ. కరుణకుమారి, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, హౌసింగ్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



రన్నింగ్‌రేస్‌లో పాల్గొన్న క్రీడాకారిణులు

గ్రిగ్‌పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని కొరిమెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 98వ నియోజకవర్గస్థాయి గ్రిగ్ పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మీరమ్మ, ఎంఇఒ జానకీ రామ్, వైసిపి నాయకులు ప్రసాద్ రెడ్డి, కమిమల్ల పల్లెని జెండాఊపి పోటీలను ప్రారంభించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తామని ఎంఇఒ జానకీరామ్ తెలిపారు. విద్యార్థులకు, పిజికల్ డైరెక్టర్లకు అన్ని వసతులు కల్పించామన్నారు. సర్పంచ్, గ్రామస్తులు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ పోటీలు దిగ్విజయంగా నిర్వహిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

పట్టాభిపై దాడి గర్హణీయం

ప్రజాశక్తి-కావలి

టిడిపి అధికార ప్రతినిధి పట్టాభిపై జగన్ మోహన్‌రెడ్డి కుట్రతో పోలీసులు ముసుగులు ధరించి, దాడి చేయడం గర్హణీయమని కావలి టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఖండించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుబ్బానాయుడు మాట్లాడుతూ టిడిపి అధికార ప్రతినిధి పట్టాభిపై పోలీసులే ముసుగు వేసుకొని దాడి చేయడం దుర్మార్గమన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు, దుర్మార్గంగా వ్యవహరించటం దేశంలో ఎక్కడా లేదని మండిపడ్డారు. రైతుల పొలాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం "నీరు-చెట్టు" పథకం కింద అనేక చెరువులు, కాలువలు అభివృద్ధి, పనులు చేసిన సాగునీటి సంఘాల అధ్యక్షులకు బిల్లులు వై.సి.పి ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. టిడిపి నాయకులను ఆర్థికంగా నష్ట పరచడానికి బిల్లులు చెల్లించక పోవటం దుర్మార్గమని తెలిపారు. కోర్టుల జోక్యంతో బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి వస్తే బిల్లుల బకాయిల్లో 20 శాతం తగ్గించి తీసుకోమని జిల్లా కలెక్టర్ ద్వారా బెదిరిస్తున్నారన్నారు. పనులు చేసిన టిడిపి వాళ్లే కాదని, వైసిపి వాళ్ల కూడా బిల్లులు రాక సిఎం సైకో మనస్తత్వానికి బలవుతున్నారని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా అధికార ప్రతినిధి ఏగురి చంద్రశేఖర్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.మస్తాన్, జిల్లా పార్టీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అహ్మద్ రఫీ, నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, రూరల్ మండల రైతు విభాగం అధ్యక్షులు పులి సుధాకర్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక జెడ్‌పి హైస్కూల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం సయ్యద్ అబ్దుల్ హమీద్ తెలుగు, ఉర్దూ భాషలలో రెండు పాటలు రాయించి వాటిని సంగీతం జోడించి సీడీలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎఎండి ఇంతియాజ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మౌలానా జీవిత చరిత్ర విశేషాలు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మార్చిలో జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు మైపాటి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మైపాడు గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పట్టభద్రులు పొక్కిరెడ్డి బాబు, మీగడ వెంకటేశ్వరరెడ్డి లను కార్మికులు, రైతులు, ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా గెలిపించుకోవాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆలోచించి మేధావులను ఎన్నుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శరత్, శ్యామ్ రెడ్డి, చీమకుర్తి శ్రీనివాసులురెడ్డి, రైతు విభాగం నాయకులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : శాసనమండలిలో ప్రజావాణిని వినిపించే పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మాదరాజుగూడూరు



గ్రామంలో ప్రజాసంఘాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆలూరు తిరుపాలు, ఎం.పెంచలయ్య, ఎం.పుల్లయ్య, డక్కా సురేష్, ఎం.కేశవులు, ఎం.ధనుంజయ, పంబడి శ్రీనివాసులు, మబ్బు భాను తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల నామినేషన్‌కు తరలివెళ్లిన యుటిఎఫ్, ప్రజాసంఘాల నాయకులు



ప్రజాశక్తి-అనంతసాగరం : తూర్పు నియోజకవర్గ ఎంఎల్‌సి స్థానాలకు పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమానికి బుధవారం మండల యుటిఎఫ్ ప్రజాసంఘాల నాయకులు తరలివెళ్లారు. పట్టభద్రుల అభ్యర్థి మీగడ వేంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంఎల్‌సి స్థానాలకు నామినేషన్ వేశారు. కార్యక్రమానికి మండల యుటిఎఫ్ మండల అధ్యక్షులు వద్దీబోయిన వేంకటేశ్వర్లు రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్‌డి వలీఅహ్మద్, కర్పూరం వేంకటేశ్వర్లు, యుటిఎఫ్, ప్రజా సంఘాల నాయకులు తరలివెళ్లారు.



ఆత్మకూరు అర్బన్ : మార్చి 13న జరగనున్న ఎంఎల్‌సి పిడిఎఫ్ తూర్పు రాయల సీమ ఎంఎల్‌సి అభ్యర్థులుగా పోటీ చేయనున్న పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబురెడ్డిలు బుధవారం చిత్తూరు కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ ప్రక్రియకు మద్దతుగా ఆత్మకూరు నుండి పలువురు నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ప్రజాసంఘాల నాయకులు కొప్పోలు దేవిడ్‌రాజు, యుటిఎఫ్ నాయకులు శివయ్య, గంగాధర్, ఖాదర్ బాషా, పెంచలయ్య, డివైఎఫ్ఐ నాయకులు నందా శ్రీను, పొడమేకల శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ, తదితరులున్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణం 40వ వార్డులో బుధవారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం నిర్వహించారు. వార్డులోని చిరు వ్యాపారస్తులతో మాట్లాడుతూ ప్రజలు తెలుగుదేశం పార్టీ ఈసారి అధికారంలోకి వస్తుందని చెబుతూ మాలేపాటికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భగా ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ వార్డులోని సమస్యలను తెలుసుకున్నారు. వార్డులో ముఖ్యంగా పందులు, దోమలు డ్రెయినేజీ వ్యవస్థ దారుణంగా ఉందని వీటి వల్లే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలియజేశారు. ప్రభుత్వ మొండి విధానాలపై జగన్ నిరంకుశ పాలనపై ప్రజలు విసిగెత్తిపోయి ఉన్న విషయాన్ని గమనించారు. వైసిపి ప్రభుత్వంలో ఈ కావలి పట్టణంలో ఏ ఒక్క అభివృద్ధి పని చేసారో చెప్పాలని ప్రశ్నించారు. నియోజకవర్గంలో రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ దోచుకోవటం సరిపోయిందని, కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని తెలిపారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని స్లోగన్లు వినిపించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మనకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉండాలని, దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే అది ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, 40 వార్డు అధ్యక్షులు షేక్ రఫీ, వార్డు ముఖ్య నాయకులు రవి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, కావలి పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, ద్రోణాదుల వాసంతి, వెంకట్రావు, మహామ్మద్ హుస్సేన్, సయ్యద్ ఇస్మాయిల్, నలమోతు శ్రీనివాసులు, శీనయ్య, గద్దె కొండయ్య, సుబ్బారావు, శేఖర్, పార్టీ మహిళా నేతలు కొల్లూరు అశ్విని, షకీలా, లక్ష్మీదేవి, శారద, ఆనందమ్మ, మహిళలు అధిక సంఖ్యలో ముస్లిం యువకులు ఉన్నారు.



సైకిల్ యాత్రతో సంతృప్తి

ప్రజాశక్తి-కావలి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో కావలి నుంచి కాశ్మీర్ వరకు సైకిల్‌పై యాత్ర చేయటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని కావలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంతూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రథసారథి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేయడం పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తన యాత్రకు సహాయ సహకారాలు అందించిన మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలానే తనను ప్రతి యాత్ర సమయంలో ప్రోత్సహించిన అప్పల కళ్యాణ్ చక్రవర్తి, పసుపులేటి శ్రీనువాసులకు కృతజ్ఞతలు తెలిపారు. అలానే తనయాత్రకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షుడు దేవకుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాల వెంకట్రావు, పట్టణ అధ్యక్షులు అనుమాల శెట్టి వాసులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కరీంబాషా, మనుసూర్ పాల్గొన్నారు.

'ఉపాధి' లక్ష్యాలను సాధించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

మండలంలో ఉపాధి పనుల లక్ష్యాలను సాధించాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 2023 లాగా లేబర్ వేజెస్ లక్ష్యాలను పూర్తి చేయాలని దీనికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎస్‌సి, ఎస్‌టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు తప్పకుండా చుపాలని, అలాగే గిట్టుబాటు కూలీ రూ.257 ప్రతి ఒక్కరికీ వచ్చేవిధంగా పని కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి జాబ్‌కార్డు కలిగిన ఉపాధి కూలీల ఆధార్ కార్డు ను ఆన్లైన్ ద్వారా అనుసంధానం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఎ.పి.ఒ. శిరీష రెడ్డి, టెక్నికల్ సహాయకులు వినోద్, రవీంద్ర, మధు సూధన్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

'నలంద'లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-కావలి



స్థానిక వెంగళరావు నగర్‌లో ఉన్న నలంద ఈ టెక్నో స్కూల్‌లో బుధ వారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల మాతృ మూర్తులు వంటకాలు చేసుకుని వచ్చి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఏరియా వైద్యశాల మాజీ సూపర్డెంట్ డాక్టర్ మండవ వెంకటేశ్వర్లు పాల్గొని వంటకాలను రుచి చూసి, ఏ వంటకం ఏ శక్తిని ఇస్తుందో తెలియజేశారు. అలానే "అమ్మకు వందనం" అనే కార్యక్రమం కూడా పాఠశాలలో నిర్వహించగా విద్యార్థులను వారి మాతృమూర్తులు దీవించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి వారికి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు నలంద విద్యాసంస్థల చైర్మన్ యండి ముజహర్, డైరెక్టర్స్ వసీమ్, ఫహీమ్‌లు అభినందించారు. ప్రిన్సిపాల్ ఎస్‌కె.ఫరీదా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారుల కృషి ప్రశంసనీయం

ప్రజాశక్తి-కొడవలూరు



ఉదయ కాళేశ్వరుని బ్రహ్మోత్సవాల విజయవం తానికి అధికార యంత్రాంగం చేసిన కృషి ప్రశంసనీయమని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు కొనియాడారు. మండలంలోని గండవరంలో కొలువైన గంగా పార్వతి సమేత ఉదయకళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14నుంచి 21వ తేదీ వరకూ అత్యంత వైభవంగా నిర్వహించడం తెల్సిందే. ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కషి చేసిన వివిధ శాఖల అధికారులను ఆలయ ప్రాంగణంలో బుధవారం చలపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి పర్యవేక్షించడంతోపాటు ప్రత్యేకంగా ఒక అడిషనల్ ఎస్‌పిని డివిజన్లోని పోలీసు యంత్రాంగాన్ని కేటాయించిన ఎస్‌పికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సన్మానింపబడ్డ వారిలో బుచ్చి, కోవూరు సిఐలు జి.రామారావు, కె.రామకృష్ణారెడ్డి, తహశీల్దారు రమాదేవి, ఎంపిడిఒ పి.సుబ్రమణ్యం, ఆలయ ఇఒ బి.శాంతయ్య, అర్చకులు బండారు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.